09-03-16 ఓం శాంతి మధువనం

# పత్రపుష్పము

నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి అల్లారు ముద్దుపిల్లలు, సదా పరమాత్మ ప్రేమలో మునిగి ఉండేవారు, బాప్‌దాదా ఆజ్ఞాకారులు, నమ్మకస్థులు, విశ్వాసపాత్రులు, సంగమయుగ మహాయోగులు, మహా తపస్వీలైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు విదేశములోని బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులందరూ ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతిని స్వీకరించండి.

తర్వాత సమాచారమేమనగా – మీరందరూ శివ భోళానాథుడైన బాబా యొక్క వజ్రతుల్యమైన త్రిమూర్తి శివజయంతిని చాలా ఘనంగా జరిపి ఉంటారు. ఈ సందర్భంలో భారతదేశములోని నలువైపులా సేవలకు సంబంధించి చాలా సంబరము జరుగుతుంది. కొన్నిచోట్ల మేళాలు, కొన్నిచోట్ల ప్రదర్శనీలు, ర్యాలీలు, ధర్మ సమ్మేళనాలు మొదలగువాటి ద్వారా వేలాది, లక్షలాది ఆత్మలకు శివ అవతరణ యొక్క దివ్య సందేశము లభిస్తుంది. ఈ శివజయంతి పండుగ కూడా ఎంతటి అతీతమైన–ప్రియమైన స్మృతిచిహ్నము! పిల్లలు తండ్రికి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలుపుతారు మరియు తండ్రి పిల్లలకు అలౌకిక పుట్టినరోజుకు శుభాకాంక్షలను ఇస్తారు. ఈసారి మధువనమునకు నలువైపుల నుండి డబల్ విదేశీ పిల్లల సందడి కూడా చాలా ఎక్కువగా ఉన్నది. పైన జ్ఞాన సరోవరము మరియు పాండవ భవనము, రెండు స్థానాలూ పూర్తిగా నిండిపోయాయి. అందరూ భిన్న–భిన్న స్థానాల నుండి శివబాబా పతాకాన్ని ఎగురవేస్తూ, సంతోషాలను అనుభవిస్తూ, జ్ఞానయోగాల ద్వారా తమ ఒడిని నింపుకుంటూ ఉన్నారు.

చూడండి, బాప్‌దాదా అవ్యక్తమై ఉన్నా కూడా ఎంత మంచి సూచనలను ఇస్తూ ఉన్నారు, బాబా అంటారు – పిల్లలూ, సంగమయుగము డైమండ్ యుగము, ఈ యుగములోనే మీకు సర్వ ప్రాప్తులూ లభిస్తాయి. స్వయం భగవంతుడు తన అసలైన పిల్లలను కలుస్తారు. ఈ సంగమయుగమే మహాయోగులుగా అయ్యే సమయము. ఈ అమూల్య సమయములో మేము అంతర్ముఖులై ఉండాలి అన్నది సదా ధ్యానములో ఉండాలి. అంతర్మఖీ సదా సుఖీ అని అనబడుతుంది. బాహ్యాముఖతలోకి వచ్చి పరచింతన, పరదర్శన చెయ్యకూడదు, స్వచింతన చేస్తూ బాబా సమానంగా మాస్టర్ దుఃఖహర్త–సుఖకర్తలుగా అవ్వాలి. రెండవది – డైరెక్ట్ భగవంతుడే భాగ్యమును తయారుచేసే శ్రేష్ఠ కలమును మనందరి చేతికి ఇచ్చారు. కనుక ఆ శ్రేష్ఠ కర్మరూపీ కలము ద్వారా ఉన్నతోన్నతమైన భాగ్యమును తయారుచేసుకుంటూ వెళ్ళండి. ఈ సంగమయుగములో మధురమైన బాబా స్మృతిలో ఉండే పురుషార్థము ద్వారా ఏదైతే సంతోషము లభిస్తూ ఉందో, ఇదే ఆత్మ కొరకు ఖజానా కూడా మరియు ఔషధము కూడా అని అనిపిస్తుంది. బాబా కూడా పిల్లలైన మనల్ని చూసి ఎంతో సంతోషిస్తారు! మనము కూడా బాబాను చూసి చాలా చాలా సంతోషిస్తాము. నిన్ననైతే బాబా పిల్లలైన మనల్ని చూసి ఎంతో సంతోషించారు. మనము కూడా మనస్ఫూర్తిగా వాహ్ బాబా వాహ్ అని అంటాము, బాబా కూడా వాహ్ పిల్లలూ వాహ్ అని అంటారు. ఇకపోతే, ఏ విషయమైనా ఎదురుగా వస్తే దానికి బిందువును పెట్టేయండి, ఇలా పెట్టడం ద్వారా పది విషయాలు ఒక్క క్షణంలో మంచిగా అయిపోతాయి. బిందువును పెట్టడానికి ఎటువంటి కష్టము కూడా లేదు. శాంతి, సత్యత మరియు ప్రేమతో పనిని జరిపించినట్లయితే పరస్పరములో వ్యవహారము కూడా మంచిగా అయిపోతుంది.

మనము ఎంతగా ఏకాగ్రచిత్తులుగా ఉంటామో అంతగా బాబా నుండి స్నేహాన్ని పొందగలము. కేవలము స్నేహమే కాదు, అతీంద్రియ సుఖం కూడా అనుభవము అవుతుంది. బాబా యొక్క నిజ జ్ఞానము అతీంద్రియ సుఖములో ఉండేందుకు చాలా సహాయపడుతుంది. అందులో కొంచెము కూడా పేరు–ప్రతిష్ఠలు–గౌరవముల జ్ఞానము లేదు. బాబా దేనినైతే చదివిస్తారో దాని చింతన, మననము, మంథనములలో మనస్సు లేక చిత్తము ఉంటుంది కనుక చాలా మజా వస్తుంది. ఎవరైతే తమంతట తామే చేస్తారో, చేయిస్తారో, అటువంటి కరన్‌కరావన్‌హార్(చేసేవారు, చేయించేవారు) చేస్తారు కూడా, చేయిస్తారు కూడా. తనువు ద్వారా నేనైతే ఆరోగ్యంగా ఉన్నాను అని కాదు. తనువు కనెక్షన్ మనస్సుతో ఉంది, మనస్సు కనెక్షన్ తనువుతో ఉంది. ధనము గురించి నాతో మాట్లాడకండి. బాబాకు తెలుసు, యజ్ఞానికి తెలుసు. ఇచ్చేవారికి తెలుసు, బాబాకు తెలుసు. సదా ఈ నిశ్చింత స్థితిలో ఉండటాన్ని బాబా నేర్పించారు. నా మధురాతి మధురమైన సోదరీ సోదరులారా, చెప్పండి, ఇలాగే ఉంటున్నారు కదా!

అచ్ఛా– అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు

ఈశ్వరీయ సేవలో,

బి.కె.జానకి

## అవ్యక్త సూచనలు

# "విధి ద్వారా సిద్ధి స్వరూపులుగా అవ్వండి"

1. ఆత్మిక దృష్టిలో ఉండే అభ్యాసమును చేస్తూ ఉన్నట్లయితే ఈ విధి ద్వారా సంకల్పము కూడా నెరవేరుతుంది. అక్కడ ఉన్నది రిద్ధిసిద్ధి మరియు ఇక్కడ ఉన్నది విధి ద్వారా సిద్ధి. కేవలము పదాలలో తేడా ఉన్నది. ఆ రిద్ధిసిద్ధి అల్పకాలికమైనది, ఈ స్మృతి యొక్క విధి ద్వారా సంకల్పాలు మరియు కర్మల సిద్ధి అవినాశిగా ఉంటుంది. ఏ విధంగా వారు రిద్ధిసిద్ధులను ఉపయోగిస్తారో అలా మీరు స్మృతి యొక్క విధి ద్వారా సంకల్పాలు మరియు కర్మల సిద్ధిని ప్రాప్తి చేసుకోండి.

2. మీ పురుషార్థపు లక్ష్యము - సిద్ధిని పొందటము. విధి మరియు సిద్ధి అనేది యథార్థము కానీ లోకులు విధి ద్వారా సిద్ధిని ప్రాప్తి చేసుకునేందుకు బదులుగా రిద్ధిసిద్ధులలోకి వెళ్ళిపోయారు. ఒకవేళ మీరు యథార్థ విధిపూర్వక సంకల్పాలను చేస్తున్నట్లయితే సిద్ధి తప్పకుండా జరుగుతుంది. ఒకవేళ విధి సరిగ్గా లేనట్లయితే సిద్ధి కూడా ఉండదు.

3. ఇప్పుడు మీరు సేవలో ఎంతటి శక్తిశాలి పరిక్రమణ చెయ్యాలంటే ఆత్మలందరూ పూర్వజులైన మిమ్మల్ని గుర్తించి ప్రాప్తి యొక్క అధికారమును ప్రాప్తి చేసుకోవాలి. ఏదో విన్నారు, మంచిగా విన్నారు అన్న మాటలకు బదులుగా ఏదో లభించింది అన్నటువంటి అనుభూతిని చెయ్యాలి. మంచిగా వినిపిస్తారు అని కాదు, మంచిగా తయారుచేస్తారు. తక్కువ ఖర్చు, తక్కువ శక్తి, తక్కువ సమయము - ఈ విధి ద్వారా సిద్ధిస్వరూపులుగా అవ్వండి.

4. స్వయమును నిమిత్తముగా భావించి నడవటము, ఇది ఎగిరేకళకు సాధనము. ఈ విధి ద్వారా సదా సిద్ధిని పొందే శ్రేష్ఠ ఆత్మలుగా అవ్వండి. నిమిత్తంగా అవ్వడము అంటే ఇది ఒక లిఫ్టు వంటిది, దీని ద్వారా సెకండులో చేరుకునే, ఎగిరే కళ వారిగా అవుతారు. ఉన్నతిలోకి వెళ్ళే కళలో ఉండేవారు, చలించే వారు కాదు. చలించడం నుండి రక్షించేవారు. అగ్ని యొక్క సెగలోకి వచ్చేవారు కాదు, అగ్నిని ఆర్పేవారు. కావున నిమిత్త భావము సర్వ ఫలాల ప్రాప్తిని స్వతహాగా చేయిస్తుంది.

5. ఇప్పుడు మిగిలి ఉన్న కొద్ది సమయాన్ని నిరంతర యోగి, నిరంతర సేవాధారి, నిరంతర సాక్షాత్కార స్వరూపము, నిరంతరం సాక్షాత్ బాబా సమానంగా ఉండి, ఈ విధి ద్వారా సిద్ధిని ప్రాప్తి చేసుకోండి. సదా లైట్(తేలిక)గా ఉంటూ లైట్(ప్రకాశ) కిరీటాన్ని ధారణ చెయ్యండి. మీ కర్మలతో, మాటలతో ఆత్మిక నషా మరియు నిశ్చింతత యొక్క చిహ్నాలు అనుభవం అవ్వాలి. నిశ్చిత విజయీ యొక్క నషా మరియు నిశ్చింత స్థితి-ఇది బాబా హృదయసింహాసనాధికారి ఆత్మ లక్షణము.

6. బ్రహ్మాబాబా ఒక్క సెకండులో శ్రేష్ఠ మతం అనుసారంగా ప్రతి అడుగును వేసారు, బాబా సూచన అనుసారంగా బ్రహ్మాబాబా కర్మ మరియు అడుగు. శ్రీమతం అనుసారంగా తనువును కూడా సమర్పించారు, మనస్సును కూడా మన్మనాభవ యొక్క విధితో సిద్ధి స్వరూపంగా చేసారు, ఇలా ఫాలో ఫాదర్.

7. మన్మనాభవ విధితో మనస్సును అనగా ప్రతి సంకల్పాన్ని సఫలతా స్వరూపంగా చెయ్యాలి, భవిష్య చింతను విడిచి నిశ్చింతగా అయ్యి ధనాన్ని కూడా సమర్పించి పదమాలరెట్ల భాగ్యాన్ని జమ చేసుకోండి. లౌకిక సంబంధాలను అలౌకికంలోకి పరివర్తన చెయ్యండి. నాది అన్న బుద్ధిని, అభిమాన బుద్ధిని కూడా సమర్పించండి. అప్పుడు తనువు, మనస్సు, బుద్ధి నిర్మలంగా, శీతలంగా మరియు సుఖదాయిగా అవుతాయి, ఇదే విధి ద్వారా సిద్ధిని ప్రాప్తి చేసుకోవడము.

8. కర్మాతీతము అంటే - అన్ని రకాల హద్దు స్వభావ సంస్కారాల నుండి అతీతంగా మరియు ప్రియంగా అవ్వడము. హద్దు అంటే బంధనము, బేహద్ అంటే

నిర్బంధనము, కనుక సదా హద్దులను విడిచి బేహద్‌లో ఉండండి, ఈ విధితోటే సిద్ధిని ప్రాప్తి చేసుకుంటూ వెళ్ళండి.

9. అనేక “నాది–నాది” అన్న వాటిని ఒక్క “నా బాబా” లో ఇమిడ్చి వేయండి. ఒక్కరిని గుర్తు చెయ్యడం సహజం, ఈ ఒక్క నా బాబాలో అన్నీ వచ్చేస్తాయి. ‘నాది’ అన్నదానిని ఎప్పుడూ మర్చిపోము. “నా బాబా” అంటే యోగం శక్తిశాలిగా జరుగుతుంది. నా సంబంధము, నా పదార్థము – ఈ “అనేక నావి” గుర్తుచేసుకుంటే యోగం బలహీనమవుతుంది. కనుక ఈ సహజ విధితో పురుషార్థంలో వృద్ధిని తీసుకురండి అనగా సిద్ధి స్వరూపులుగా అవ్వండి.

10. ఏ సాధనాలైనా కేవలం నిమిత్తమాత్రమైనవే. సాధన నిర్మాణానికి ఆధారము. కావున సాధనాలకు మహత్వాన్ని ఇవ్వకండి, సాధనకు మహత్వాన్ని ఇవ్వండి. నేను సిద్ధి స్వరూపాన్ని, సాధనా స్వరూపాన్ని కాదు అని భావించండి. సాధన చేస్తే సిద్ధి తప్పక లభిస్తుంది. సాధనాల ఆకర్షణలో సిద్ధి స్వరూపాన్ని మర్చిపోవద్దు.

11. ప్రతి లౌకిక వస్తువును చూస్తూ, లౌకిక విషయాలను వింటూ, లౌకిక దృశ్యాలను చూస్తూ, లౌకికాన్ని అలౌకికంలోకి పరివర్తన చెయ్యండి అనగా జ్ఞాన స్వరూపులుగా అయ్యి ప్రతి విషయం నుండి జ్ఞానాన్ని నేర్చుకోండి. అప్పుడు ప్రతి విషయంలో సిద్ధి లభిస్తూ ఉంటుంది.

12. బ్రహ్మాబాబా సదా సిద్ధి స్వరూపులు అనగా సిద్ధిని ప్రాప్తి చేసుకునే ఉన్నారు, అలా బాబా సమానమైన మస్తకమణులు కూడా సర్వ సిద్ధి రూపులు. బాబా మహిమ ఏదైతే ఉన్నదో, అది సర్వ మహిమా యోగ్యమైనది అనగా సర్వ యోగ్యతల సంపన్న స్వరూపము. ఎలా అయితే జ్ఞాన ప్రభావం ఉంటుందో అలాగే యోగం యొక్క సిద్ధి స్వరూపానికి ప్రభావం ఉంటుంది. మీరు అనుభవాల సాగర గర్భంలోకి వెళ్ళినప్పుడు ఇది జరుగుతుంది. రోజూ ఏదో ఒక కొత్తదనాన్ని అనుభవం చెయ్యండి.

13. సిద్ధి స్వరూపంగా అవ్వడానికి స్మృతి యాత్రపై అటెన్షన్ పెట్టండి, సేవ చేస్తూ కూడా స్మృతిలో నిమగ్నమై ఉండండి. ఎలా అయితే సేవాధారులు మంచివారు అన్న ప్రభావం ఉన్నదో అలాగే నిరంతర యోగులు ఇప్పుడు స్టేజి మీదకు రావాలి. ఈ ఆవిష్కారాన్ని చేసే పనిలో పడండి. ఎవ్వరూ చెయ్యనిది నేను చెయ్యాలి – ఇటువంటి స్మృతియాత్రల అనుభవాల రేస్‌ను చెయ్యండి.

14. ఇప్పుడు పవిత్ర ఆత్మలైన మీరు సదా సిద్ధి స్వరూపులు, సదా కోసం ప్రాప్తిని చేయించేవారు, కేవలం చమత్కారాన్ని చూపించేవారు కాదు, మెరిసే జ్యోతి స్వరూపులుగా చేసేవారు, అవినాశి భాగ్యము యొక్క మెరిసే నక్షత్రాన్ని తయారు చేసేవారు, కావున అంతిమంలో అందరూ పవిత్ర ఆత్మలైన మీ వద్దకే అంచలి కోసం వస్తారు. ఇందుకోసం ఇప్పటినుండే సుఖశాంతుల జననిగా, పవిత్ర ఆత్మగా అవ్వండి. ఆశీర్వాదాల స్టాక్‌ను జమ చేసుకోండి. అప్పుడు అంతిమంలో అందరికీ అంచలిని అందించగలరు.

15. సదా సంతుష్టమణిగా అనగా సిద్ధిస్వరూపంగా తపస్వీమూర్తిగా అవ్వండి. మీవద్ద అల్పకాలికమైన సిద్ధులు లేవు, ఇవి అవినాశి మరియు ఆత్మిక సిద్ధులు. కేవలం సత్యత యొక్క ధైర్యంతో విశ్వాసపాత్రులుగా అవ్వండి. సత్యాన్ని ఎప్పుడూ నిరూపించలేము, సత్యత స్వయమే సిద్ధి అయ్యి ఉంటుంది కనుక నిరూపించకండి కానీ సిద్ధి స్వరూపులుగా అవ్వండి.

16. సమయం యొక్క గతి అనుసారంగా ఇప్పుడు తపస్సు యొక్క అడుగులను సహజంగా మరియు తీవ్రగతితో వేస్తూ ముందుకు సాగండి. బుద్ధిలో ఏ సంకల్పమైనా వస్తే ఆ సంకల్పం బీజం వంటిది, వాచా మరియు కర్మలు ఆ బీజానికి విస్తారము, ఒకవేళ సంకల్పం అనగా బీజాన్ని త్రికాలదర్శి స్థితిలో స్థితి అయి పరిశీలిస్తే, శక్తిశాలిగా చేస్తే వాణి మరియు కర్మలలో స్వతహాగానే సహజ సఫలత ఉండనే ఉన్నది.